జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
భద్రాద్రి కొత్తగూడెం
సోమవారం | 16 | జూన్ | 2025 ◆ పేజీలు : 5



# ధార్తి అభజాన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష అభియాన్ శ్యాచురేషన్ క్యాంపులు సద్వినియోగం చేసుకోవాలి : ఐటీడీఏ పీవో



**భద్రాచలం టౌన్,జూన్ 15(ప్రజాజ్యోతి):** ఆదివాసీ గిరిజన గ్రామాల్లో నివసిస్తున్న గిరిజన కుటుంబాల సౌకర్యార్థం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధార్తి అభజాన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష అభియాన్ శ్యాచురేషన్ క్యాంపులు గిరిజన కుటుంబాలు, కొండరెడ్ల గిరిజనులు సద్వినియోగం చేసుకునేలా ఎంపీడీవోలు, వివిధ శాఖల అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఐటీడీఏ పీవో రాహుల్ ఆదివారం తెలిపారు. 16 నుంచి 30వ తేదీవరకు పీఎం ధర్తి అభజాన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష అభియాన్పై గిరిజనుల వికాసానికి సామాజిక, ఆర్థిక అభ్యున్నతికి అమలుచేస్తున్న ఈ పథకం కింద జిల్లాలోని ఐటీడీఏ పరిధిలో 19 మండలాలను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ఈ పథకంపై అవగాహన కల్పించేందుకు నిర్వహించే క్యాంపుల్లో

మిగతా 2 లో...




## కీలక బస్టాండ్‌లో....

# నిఘా నేత్రాలేవీ...?

2 లో..

- నిత్యం ప్రయాణికులతో రద్దీగా ఉండే ప్రాంగణం
- 24 గంటలు రవాణా సౌకర్యం
- రెండు రాష్ట్రాలను కలిపే బస్ స్టాండ్ లో కనీస భద్రత ప్రమాణాలు ఏవి...?

◆ అశ్వారావుపేట, ప్రజాజ్యోతి

రెండు రాష్ట్రాల సరిహద్దులో ఉన్న బస్ స్టాండ్..నిత్యం వందలాది మంది ప్రయాణికులు సుదూర ప్రాంతాలకు ప్రయాణించే ప్రాంగణం..24 గంటల పాటు ప్రయాణ సౌకర్యం.. ఇక్కడి నుంచి హైదరాబాద్, విశాఖపట్టణం,తిరుపతి,విజయవాడ వంటి పెద్ద నగరాలతోపాటు ఖమ్మం,భద్రాచలం,వరంగల్,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని రాజమండ్రి,ఏలూరు,తణుకు, భీమవరం వంటి ప్రాంతాలకు బస్సులు నిత్యం రాకపోకలు చేస్తుంటాయి బస్టాండ్ నుంచి రోజు 100కు పైగానే బస్సులు తిరుగుతుండగా వాటి ద్వారా సుమారు 5వేల నుంచి 6 వేల వరకు ప్రయాణికులు రాకపోకలు చేస్తు రోజుకు లక్షలరూపాయలలో ఆదాయం అందిస్తున్నారు. ఇంతటి ముఖ్యమైన బస్టాండ్ లో నిఘా కెమెరాలు లేక పోవడం గమనార్హం. గతంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినప్పటికీ మెయింటినెన్స్ లేక అవి పనికి రాకుండా పోయాయి.

# మినీ బస్ షెల్టర్లను ప్రారంభించిన ఎమ్మెల్యే కూనంనేని




4 లో...

# వీధి లైట్లు వెలగడం లేదు వేయండి మహా ప్రభో...!!



**టేకులపల్లి,జూన్ 15,ప్రజాజ్యోతి :** పంచాయతీ పరిధిలోని బోడు రోడ్డు లో సెంట్రల్ లైటింగ్ లోనే వెలగని వీధిలైట్లు దర్శనమిస్తున్నాయి అని ప్రజలు ఆరోపిస్తున్నారు. సింగరేణి అధికారులు గ్రామపంచాయతీ అధికారులను గ్రామ ప్రజలు వీధి దీపాలు వెలగకపోయినా అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీధి లైట్లును వెలిగేలా వేయండి మహా ప్రభో అంటున్నారు.




# కీలక బస్టాండ్‌లో.... నిఘా నేత్రాలేవీ...?

- నిత్యం ప్రయాణికులతో రద్దీగా ఉండే ప్రాంగణం
- 24 గంటలు రవాణా సౌకర్యం
- రెండు రాష్ట్రాలను కలిపే బస్ స్టాండ్ లో కనీస భద్రత ప్రమాణాలు ఏవి...?

◆ అశ్వారావుపేట, ప్రజాజ్యోతి

**రెండు రాష్ట్రాల సరిహద్దులో ఉన్న బస్ స్టాండ్..నిత్యం వందలాది మంది ప్రయాణికులు సుదూర ప్రాంతాలకు ప్రయాణించే ప్రాంగణం..24 గంటల పాటు ప్రయాణ సౌకర్యం.. ఇక్కడి నుంచి హైదరాబాద్, విశాఖపట్టణం,తిరుపతి,విజయవాడ వంటి పెద్ద నగరాలతోపాటు ఖమ్మం,భద్రాచలం,వరంగల్,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని రాజమండ్రి,ఏలూరు,తణుకు, భీమవరం వంటి ప్రాంతాలకు బస్సులు నిత్యం రాకపోకలు చేస్తుంటాయి బస్టాండ్ నుంచి రోజు 100కు పైగానే బస్సులు తిరుగుతుండగా వాటి ద్వారా సుమారు 5వేల నుంచి 6 వేల వరకు ప్రయాణికులు రాకపోకలు చేస్తు రోజుకు లక్షలరూపాయలలో ఆదాయం అందిస్తున్నారు. ఇంతటి ముఖ్యమైన బస్టాండ్ లో నిఘా కెమెరాలు లేక పోవడం గమనార్హం. గతంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినప్పటికీ మెయింటినెన్స్ లేక అవి పనికి రాకుండా పోయాయి.**

### నిత్యం జేబుదొంగల హల్ చల్

ఈ బస్టాండ్ లో జనవరి నుంచి చూస్తే జనవరిలో ఒక మహిళ భీమవరం వెళ్ళేందుకు బస్ స్టాండ్ కి వచ్చారు.. ఆమె పర్సు లో నుండి సుమారు 10కాసులకు పైగా బంగారు ఆభరణాలను దొంగలు కాజేశారు. ఇదే తరహాలో పలువురు ప్రయాణికుల పర్సులు, చరవాణుల చోరీలు రోజు జరుగుతూనే ఉన్నాయి. ఈ కేసులన్నింటిలోనూ ఎటువంటి సాక్ష్యాలు పోలీసులకు, అధికారులకు చిక్కటంలేదు. అదే కెమెరాలు ఉన్నట్లయితే ఆయా ఘటనలకు సంబంధించిన సమాచారం దొరికి దొంగలు చిక్కేవారు. అంతేకాకుండా తమను సీసీ కెమెరాలు గమనిస్తున్నాయన్న భయం చాలావరకు ఈ తరహా ఘటనలలో చోటుచేసుకునే అవకాశం ఉండేది.

### భద్రతా చర్యలు తీసుకోవాల్సిందే.

కీలకమైన ఇటువంటి బస్టాండ్ లో గట్టి నిఘా ఉంచడానికి ప్రయాణికుల కదలికలను 24 గంటలు నమోదు చేయడానికి సీసీ కెమెరాలు ఏర్పాటు అవశ్యకమని విశ్లేషకులు అంటున్నారు. అంతేకాకుండా సంఘ వ్యతిరేక కార్యకలాపాలను నియంత్రించడానికి అనుమానాస్పద వ్యక్తుల కదలికలను గమనించడానికి బస్టాండ్ లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాల్సిందేనని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండటానికి కూడా అవసరమని వారు అభిప్రాయాలను వెలిబుచుతున్నారు. ప్రయాణికుల భద్రతకు సంబందించిన విషయంలో అధికారులు తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని,మరిన్ని ఘటనలు చోటు చేసుకోక ముందే కెమెరాలు ఏర్పాటు వేయాలని ప్రజలు కోరుతున్నారు.

### అనుమతులకోసం ప్రతిపాదనలు పంపించాం...రాజ్యలక్ష్మి ,సత్తుపల్లి ఆర్టీసీ డిపో మేనేజర్

రాష్ట్రవ్యాప్తంగా ప్రస్తుతం ఏ క్యాటగిరీలో ఉన్న బస్ స్టేషన్లకు సీసీ కెమెరాలు ఏర్పాటు ప్రక్రియ నడుస్తుంది. అశ్వారావుపేట బస్టాండ్ బి కేటగిరీలో ఉంది అయినప్పటికీ సిసి కెమెరాలు కోసం ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపించాము.

## త్వరలోనే సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తాం...

**పింగళి నాగరాజు,**
**సర్కిల్ ఇన్స్పెక్టర్, అశ్వారావుపేట**



దాతల సహకారంతో త్వరలోనే అశ్వారావుపేట బస్టాండ్ లో సీసీ కెమెరాలను అమరుస్తాం. సీసీ కెమెరాలు లేకపోవడం వలన ఏవైనా దొంగతనాలు జరిగినప్పుడు ఇబ్బందులు జరుగుతున్న మాట వాస్తవమే.. సీసీ కెమెరాలు నేర నియంత్రణలో చాలా కీలకంగా ఉపయోగపడతాయి. రద్దీగా ఉండే ప్రదేశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి గస్తి ముమ్మరం చేస్తాం . దొంగల విషయంలో కఠినంగా వ్యవహరిస్తాం..

## ధార్తి అభజాన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష అభియాన్ శ్యాచురేషన్ క్యాంపులు సద్వినియోగం చేసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి... )

ఆధార్, కులధృవీకరణ, ఓటర్, రేషన్, కిసాన్ క్రెడిట్ , కిసాన్ సమ్మాన్ నిధి, ఆయుష్మాన్ భారత్, ఆర్వ్వెఎస్ఆర్, జన్జన్, ఎన్ఆర్జీఎస్ తదితర వాటిని అర్హులకు అందించడం జరుగుతుందన్నారు. గ్రామాల్లో జరిగే సదస్సులకు ఎంపీడీవోలు ప్రత్యేక చొరవ చూపి పంచాయతీ సహకారంతో గోడలకు వాల్పోస్టర్లు అంటించి ప్రచారం చేయాలన్నారు. ఈ పథకంలో గుర్తింపు కార్డులు అర్హులందరికీ అందేలా చర్యలు చేపట్టాలన్నారు.

## పాలకూర, పన్నీర్‌తో కలిగే ఆరోగ్య ప్రయోజనాలు



పాలకూరను ఆహారంగా తీసుకునే వారికి ఒవేరియన్ క్యాన్సర్ వ్యాధులను నివారించవచ్చని ఇటీవలి పరిశోధనల్లో సైతం వెల్లడయ్యింది. శరీరానికి కావలసిన ఐరన్ పాలకూరలో అధికంగా ఉంది. ఈ ఐరన్ రక్తహీనతను తగ్గిస్తుంది. వ్యాధి నిరోధకశక్తిని పెంచుతుంది. జ్వరం, పిత్తం, వాయు శ్వాస సంబంధిత రోగాలకు పాలకూర దివ్యౌషధంగా పనిచేస్తుంది. పాలకూరకు రక్తాన్ని శుద్ధి చేసే తత్వం అధికంగా ఉంది. పాలకూరలో లభించే విటమిన్ సి, ఎ, మెగ్నీషియం, ఫోలిక్ యాసిడ్స్ వంటి ఖనిజాలు క్యాన్సర్ వ్యాధులను నివారించడంలో తోడ్పడతాయి. ముఖ్యంగా ఊపిరితిత్తులు, బ్రెస్ట్ క్యాన్సర్ ను అదుపు చేయటంలో పాలకూర ప్రముఖ పాత్ర పోషిస్తుంది. గుండె సంబంధిత వ్యాధుల నుండి కాపాడుతుంది. పోషకాహార నిధి అయిన పాలకూరలో లభించే ఫ్లేవనాయిడ్స్ వయసుతోపాటు వచ్చే మతిమరుపును దూరం చేస్తాయి. పాలకూరలో పదమూడు రకాల యాంటీ ఆక్సిడెంట్ లు ఉన్నాయి. ఇవి యాంటీ క్యాన్సర్ ఏజెంట్లుగా పనిచేస్తాయి.స్త్రీల సౌందర్యానికి పాలకూర ఎంతగానో తోడ్పడుతుంది. పాలకూరను వెజిటబుల్ సూప్ లోనూ, చపాతీలు పిండిలో, పకోడీల పిండిలో, పన్నీర్ తో కలిపి వండే కూరల్లోనూ పాలకూరను వాడుకోవచ్చు. ఇతర ఆకుకూరల్లా పాలకూరను కూరలా, వేపుడుగా చేసుకుని కూడా తినవచ్చు. ఎలాగైనా సరే ప్రతిరోజూ తినే ఆహార పదార్థాలలో పాలకూరను భాగం చేసుకుంటే ఆరోగ్యానికి చాలా మంచి చేస్తుందని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు.

# కారుణ్య నియామక ఉత్తర్వుల అందజేత



**ఇల్లందు, జూన్ 15, ప్రజాజ్యోతి:** సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా నుండి కారుణ్య నియామకాల్లో భాగంగా మెడికల్ అన్ఫిట్ కార్మికుల వారసులకు ఆదివారం జియం కార్యాల యంలో జియం వీసం కృష్ణయ్య ఉద్యో గ నియామక ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అతి పెద్ద బొగ్గు ఉత్పత్తి సంస్థ సింగరేణిలో ఉద్యోగం రావడం అదృష్టంగా భావించాలని, బాధ్యతగా పనిచేయాలని అలా గే భూగర్భ గనుల్లో పనిచేస్తే నైపుణ్యత పెరుగుతుందన్నారు. పని ప్రదేశంలో ఎల్లప్పుడూ రక్షణతో అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలని సం బంధిత అధికారులు తెలిపిన, రక్షణ సూత్రాలు నిత్యం పాటిస్తూ సంస్థ పురోగాభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. ఉద్యోగంలో చేరిన యువత ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా పనిలో నైపుణ్యాన్ని మెరుగుపర్చుకోవాలని, ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. సింగరేణిలో ఉద్యోగాలు వారసత్వంగా అందించిన తల్లిదండ్రులు, కుటుం బాన్ని పోషించాలన్నారు. రామగుం డం-1 ఏరియా భూగర్భ గనిలో పనిచేయుటకు నియామక ఉత్తర్వులు అందజేశామన్నారు. ఈకార్యక్రమం లో యస్ఓటూ జియం రామస్వామి, డిజియం (పర్సనల్) జివి. మోహన్ రా వు ప్రాతినిధ్య సంఘ నాయకుడు యా దగిరి, అధికారుల సంఘం నేత లచ్చి రాం, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## వీడియో కాన్ఫరెన్స్ లో రైతులందరూ తప్పక పాల్గొనండి

- ఆళ్ళపల్లి మండల వ్యవసాయ శాఖ పిలుపు



**ఆళ్లపల్లి. జూన్15. ప్రజాజ్యోతి** (సోమవారం)రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 1031 రైతు వేదికలలో వీడియో కాన్ఫరెన్స్ ప్రారంభోత్సవం మరియు రైతు భరోసా – పెట్టుబడి సాయం పంపిణీ కార్యక్రమం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించబడుతుందని, ఆళ్లపల్లి రైతు వేదికలో మధ్యాహ్నం 2.00 గంటలకు ప్రత్యక్ష ప్రసారం ప్రదర్శించబడుతుందని, మండలంలోని రైతులందరూ హాజరుకావాలని మండల వ్యవసాయ శాఖ ఆదివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చింది.

## ఆపరేషన్ కగార్ఆపాలి 17న హైదరాబాద్ లో జరిగే మహాధర్నాను జయప్రదం చేయండి:అఖిలపక్షం

**గుండాల. ప్రజా జ్యోతి. 15.** ఆపరేషన్ కగారు ఆపాలని కోరుతూ ఈనెల 17న హైదరాబాదులో జరిగే మహాధర్నను జయప్రదం చేయాలని కోరుతూ అఖిలపక్షం ఆధ్వర్యంలో వాల్పోస్టర్లను విడుదల చేశారు గుండాల మండల కేంద్రంలో ఆదివారం అఖిలపక్షం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు వాల్ పోస్టర్ల ఆవిష్కరణ అనంతరం అఖిలపక్ష నేతలు మాట్లాడుతూ అడవుల్లో ఖనిజ నిక్షేపాలను వనరులను కార్పొరేట్ సంస్థలకు అప్పజెప్పెందుకే కగారు పేరుతో చంపుతున్నారని అందుకే కగారును ఆపాలని కోరుతూ శాంతి చర్చల కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాదులో జరిగే మహాధర్నను జయప్రదం చేయాలని వారు కోరారు కేంద్ర ప్రభుత్వం కాల్పుల విరమణ ప్రకటించి మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలని డిమాండ్ చేశారు ఈ మహా దారుణకు ప్రజల అధిక సంఖ్యలో పాల్గొని మహాధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నేతలు న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు కోరం సీతారాములు పరిష్క రవి ఈసం కృష్ణ కాంగ్రెస్ నాయకులు ఈసం పాపారావు అబ్దుల్ నబీ టిఆర్ఎస్ నాయకులు తెల్లం భాస్కర్ టి రాము గడ్డం రమేష్ సిపిఐ పార్టీ నాయకులు వాగబోయిన రమేష్ గడ్డం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## భట్టి జన్మదిన వేడుకలు



**ఇల్లందు, జూన్ 15, ప్రజాజ్యోతి:** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలను డిసిసి అధ్యక్షుడు పోదెం వీరయ్య, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆదేశాల మేరకు ఆదివారం పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక కూరగాయల మార్కెట్ వద్ద గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు దొడ్డ డానియల్ జన్మదిన కేక్ ను కట్ చేసి స్వీట్లను పంపిణి చేశారు. అనంతరం ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పాలు, పండ్లు అందజేశారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధినేత సోనియా గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీకి ఎంతో సేవలందిస్తూ, బిఆర్ఎస్ పార్టీ హయాంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ, అనునిత్యం కాంగ్రెస్ పార్టీకి ఎంతో సేవలందిస్తూ, ఎమ్మెల్సీ, డిప్యూటీ స్పీకర్, ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా భట్టి విక్రమార్క సేవలందించడం జరుగుతుందన్నారు. ప్రజలకు ఉపయోగపడే ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్న ఘనత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానిదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు భోళ్ల సూర్యం, చిల్లా శ్రీనివాస్, సుదర్శన్ కోరి, యండి జాఫర్, ఇమామ్, ఎల్ కృష్ణ, నందకిషోర్, మహబూబ్, వచ్చా వెంకన్న, గుండంపల్లి సతీష్, పర్రె శ్రీనివాస్, వచ్చా వెంకన్న, కంచర్ల శ్రీనివాస్, గాడిపల్లి స్వరూప, చెంచమ్మ, సాతెల గిరి, యాకూబ్, రామకృష్ణ, సలీం, ఎనగంటి చిన్న శ్రీను, కొండూరి రాజేందర్, సైదులు, మేకల శ్యామ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## కుల గణనలో ముస్లింలకు అన్యాయం

- భద్రాద్రి కొత్తగూడెం మైనారిటీ సంక్షేమ సంఘం అధ్యక్షులు యాకుబ్ పాషా



**కొత్తగూడెం కలెక్టరేట్, జూన్ 15, ప్రజా జ్యోతి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత ఏడాది చేపట్టిన కుల గణన సర్వేలో ముస్లిం జనాభా గణాంకాల్లో తీవ్ర అవకతవకలు జరిగాయని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎండీ. యాకూబ్ పాషా ఆరోపించారు. ఆదివారం కొత్తగూడెం జిల్లా కేంద్రంలో జరిగిన సంఘం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ...2011లో కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన కుల గణన సర్వే ప్రకారం తెలంగాణలో ముస్లిం జనాభా 44,64,852గా ఉండగా,2024లో రాష్ట్ర ప్రణాళిక శాఖ ఆధ్వర్యంలో జరిగిన సర్వేలో ఈ సంఖ్య 44,57,012గా మాత్రమే చూపించడం ఎంతవరకు సమంజసం అని అన్నారు, 13 సంవత్సరాల వ్యవధిలో జనాభా పెరగకపోగా, సుమారు 7,840 మంది ముస్లిం జనాభా తగ్గిపోయినట్లు సర్వే గణాంకాలు చూపడంపై యాకూబ్ పాషా తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. జనాభా ఎక్కడైనా పెరుగుతుంది కానీ తగ్గడం ఏమిటని ఈ తప్పిదాలను కప్పిపుచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం సర్వే వివరాలను బహిర్గతం చేయడం లేదు అని ఆయన అధికారులు , నాయకులను ప్రశ్నించారు. ముస్లిం జనాభా గణాంకాల తగ్గింపు వల్ల స్థానిక సంస్థల ఎన్నికల్లో ముస్లింలకు రిజర్వేషన్ సీట్ల కేటాయింపులో తీవ్ర అన్యాయం జరిగే అవకాశం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. 2011 కేంద్ర ప్రభుత్వ సర్వే ఆధారంగా మైనారిటీ సంక్షేమ పథకాలకు నిధులు కేటాయించబడుతుండగా, తాజా సర్వే ఫలితాలు ఈ పథకాలపై ప్రభావం చూపవచ్చని ఆయన హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం కుల గణన సర్వే నివేదికలకు బదులుగా, కేంద్ర ప్రభుత్వం 2011 సర్వే ఆధారంగా రిజర్వేషన్లు కేటాయించాలని యాకూబ్ పాషా కోరారు. ముఖ్యమంత్రి ఈ విషయంపై ప్రత్యేక శ్రద్ధ వహించి, తగ్గిన ముస్లిం జనాభా గణాంకాలపై సమాధానం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే ముస్లిం సమాజానికి న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు, ఈ సమావేశంలో సంఘం నాయకులు హుస్సేన్ ఖాన్, సలీం, ఆసిఫ్, షకీల్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు జరగనున్న ప్రజావాణి రద్దు

- కలెక్టర్ జితేష్ వి. పాటిల్




నేడు జరగనున్న రైతునేస్తం కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రైతులతో రాష్ట్రవ్యాప్తంగా ముఖాముఖి కార్యక్రమం చేపట్టడంతో ఈ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా ఉన్న రైతు వేదికలలో రైతులు పాల్గొననున్నారు. జిల్లా అధికారులందరూ ఇట్టి కార్యక్రమ ఏర్పాట్లలో నిమగ్నమై ఉన్నందున సోమవారం నిర్వహించనున్న ప్రజావాణి రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. కావున ప్రజలు గమనించి దరఖా స్తులు సమర్పించడానికి ఐ డి ఓ సి కార్యాలయమునకు రావద్దని కలెక్టర్ సూచించారు.

## మావిళ్ళ కనకమ్మకు సిపిఐ ఎం నివాళి



**భద్రాచలం టౌన్, జూన్ 15 (ప్రజాజ్యోతి):** గుండెపోటుతో అకస్మాత్తుగా మృతి చెందిన రామాలయ ప్రాంతా చిరు వ్యాపారి మావిళ్ళ కనకమ్మకు సిపిఐ ఎం ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు. ఆదివారం ఉదయం అకస్మాత్తుగా గుండెపోటుతో మృతి చెందిన మావిళ్ళ కనకమ్మ మృతదేహాన్ని సిపిఐ ఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎంపీ నర్సారెడ్డి పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు లు సందర్శించి కనకమ్మ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుదీర్ఘకాలంగా రామాలయ పరిసర ప్రాంతంలో చిరు వ్యాపారిగా జీవనం కొనసాగి స్తున్న కనకమ్మ అందరితో కలవడిగా ఉంటూ అజాతశత్రువుగా జీవించాలని అన్నారు. 2013వ సంవత్సరంలో జరిగిన పంచాయతీ ఎన్నికలలో సిపిఐ ఎం పార్టీ మద్దతుతో ఒకటో వార్డు నెంబర్ గా పోటీ చేసి కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీలకు గట్టి పోటీని ఇచ్చి అతి తక్కువ ఓట్లతో ఓటమి చెందారని అన్నారు. రాజకీయాలతో సంబంధం లేకుండా అందర్నీ కలుపుకుపోయే కనకమ్మ మృతి వ్యాపారులతో పాటు ఆ కుటుంబానికి తీరని లోటని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పారెల్లి సంతోష్ కుమార్ పట్టణ కమిటీ సభ్యులు ధనకొండ రాఘవయ్య స్థానిక నాయకులు సింగరాల రామకృష్ణ కనకమ్మకు నివాళులర్పించారు.

## డిజియం పర్సనల్ కు ఘన సన్మానం





**ఇల్లందు, జూన్ 15, ప్రజాజ్యోతి:** సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియాలోని జనరల్ మేనేజర్ కార్యాలయంలో డిప్యూటీ జనరల్ మేనేజర్ (పర్సనల్) గా పనిచేసి కొత్తగూడెం ఏరియాకు బదిలీపై వెళ్తున్న జీవి. మోహన్ రావును ఆదివారం ఏరియా జియం వీసం కృష్ణయ్య, ఇతర అధికారులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జియం మాట్లాడుతూ జీవి. మోహన్ రావు గత 4 సంవత్సరాలుగా ఇల్లందు ఏరియాలో పని చేసి తనదైన ముద్ర వేశారని కొనియాడారు. కొత్తగూడెం ఏరియాలో కూడా మంచి పేరు తెచ్చుకోవాలని కోరారు. అలాగే ఎస్టిపిపి శ్రీరాంపూర్ ఏరియా నుండి ఇల్లందు ఏరియాకు బదిలీపై వచ్చిన డిప్యూటీ జనరల్ పర్సనల్ అజ్మీర తుకారం బాధ్యతలు స్వీకరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటూ జియం రామస్వామి, అధికారులు పాల్గొన్నారు.

## ధాన్యం లోడుతో వెళ్తున్న ట్రాలీ ఆటో బోల్తా

- నలుగురికి గాయాలు



**బూర్గంపహాడ్, జూన్ 15(ప్రజా జ్యోతి ):** ధాన్యం లోడుతో వెళ్తున్న ట్రాలీ ఆటో ప్రమాదవశాత్తు బోల్తా పడగా నలుగురికి గాయాలైన సంఘటన ఆదివారం బూర్గంపహాడ్ మండల పరిధిలోని లక్ష్మీపురంలో చోటుచేసుకుంది. దీనికి సంబంధించి స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... మండల పరిధిలోని లక్ష్మీపురం ఏసీ గోడౌన్ సమీపంలో ధాన్యం లోడుతో వెళుతున్న ట్రాలీ ఆటో ఒక్కసారిగా పల్టీకొట్టింది. ఈ సంఘటనలో ట్రాలీలో ఉన్న సమ్మయ్య తల, ఎడమచేయి, నాని వీపు వెనక, నాగరాజు చేతులు, కాళ్లు, నర్సయ్య కంటికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను స్థానికులు సమీపంలోని మోరంపల్లిబంజర్ పీహెచ్సీకి తరలించగా వైద్యులు వారికి చికిత్స నిర్వహించారు.

## ఘనంగా కుంజా ధర్మ జన్మదిన వేడుకలు



**భద్రాచలం టౌన్, జూన్ 15 (ప్రజాజ్యోతి ):** భారతీయ జనతా పార్టీ (బీజేపీ) రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కుంజా ధర్మారావు జన్మదినం సందర్భంగా సేవా దృక్పథంతో కుంజా సత్యవతి సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆరోగ్య నేస్తం కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్‌లో రోగులకు పండ్ల పంపిణీ చేయడంతో పాటు, సరోజినీ అనాధ వృద్ధుల మరియు వికలాంగుల ఆశ్రమంలో వారికి పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కుంజా ధర్మారావు మాట్లాడుతూ పుట్టినరోజును కేవలం వ్యక్తిగత ఉత్సవంగా కాకుండా, సేవా దినంగా జరుపుకోవడం సమాజానికి ఆనందదాయకమైన సంప్రదాయం. ప్రజల మధ్య ప్రేమను పంచే విధంగా, సేవా కార్యక్రమాలు కొనసాగాలి అని, హాస్పిటల్లో రోగులకు మంచి చికిత్స అందేలా ప్రభుత్వ విధానాలు మరింత బలోపేతం కావాలి అని అన్నారు.ఆయన కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి జన్మదినాన్ని కూడా ప్రస్తావిస్తూ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఆయన ఆరోగ్యంగా ఉండాలని, దేశానికి మరింత సేవ చేయాలని మన స్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని అన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు భద్రాచలం బీజేపీ నాయకులు, ఫౌండేషన్ సభ్యులు, వైద్య సిబ్బంది, ఆశ్రమ నిర్వాహకులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

## కేంద్ర, రాష్ట్రాలు ఎస్టీల హామీలు నెరవేర్చాలి



**టేకులపల్లి,ప్రజాజ్యోతి :** ఎస్టీలకు రాష్ట్రం 10 శాతం రిజర్వేషన్, కేంద్ర 7.5% నుంచి 14% పెంచాలని నంగారాభేరి లంబాడీ హక్కుల పోరాట సమితి నేతలు డిమాండ్ చేశారు. అలాగే శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని సాధారణ సెలవుగా ప్రకటించాలని అన్నారు. గిరిజన హక్కుల సాధనకు ఖమ్మంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి సదస్సుకు భద్రాది జిల్లా నేత లు పంతులు, భూక్య లాలు, నాగేశ్వరరావు, బాబు, పాపా, సాయి, అరుణ్ తరలివెళ్లారు.

# మినీ బస్ షెల్టర్లను ప్రారంభించిన ఎమ్మెల్యే కూనంనేని





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం** నియోజకవర్గం లక్ష్మీదేవి పల్లి మండలం లో పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలలో ఎమ్మెల్యే కూనవేని సాంబశివరావు పాల్గొన్నారు.స్థానిక లక్ష్మీదేవి పల్లి మండలం లోని చాతకొండ క్రాస్ రోడ్ వద్ద నూతనంగా నిర్మించిన మినీ బస్ షెల్టర్ ను ప్రారంభించినారు అదే విధంగా ఇల్లందు క్రాస్ రోడ్ వద్ద నూతనంగా నిర్మింపబడిన మిని బస్ షెల్టర్లను కూడా ప్రారంభించినారు తర్వాత శ్రీ రామచంద్ర ప్రభుత్వ కళాశాలలో 35 లక్షల రూపాయల డిఎంఎఫ్టీ నిధులతో పాత భవనం ఆధునికీకరణకు శంకుస్థాపన చేసినారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ కొత్తగూడెం నియోజకవర్గంలో ప్రయాణికుల సౌకర్యార్థం ఈరోజు లక్ష్మీదేవి పల్లిలో మూడు మినీ బస్ షెల్టర్ లను ప్రారంభించడం జరిగిందని నియోజకవర్గంలో మరో 9 మినీ బస్సు షెల్టర్లను ప్రారంభించనున్నట్లు తెలిపారు నియోజకవర్గ వ్యాప్తంగా 84 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేశామని తెలిపా రు నియోజకవర్గంలో ప్రజలకు ప్రభు త్వ సంక్షేమ కార్యక్రమాలను అందజేయడంతో పాటు సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తున్నానని నియోజకవర్గ అభివృద్ధికి జిల్లా మంత్రులు ముఖ్యమంత్రి సహకరిస్తున్నట్లు తెలిపారు.

## ఘనంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు



**టేకులపల్లి,జూన్ 15, ప్రజాజ్యోతి:** తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జన్మదినం సందర్భంగా ఆదివారం టేకులపల్లి మండల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూక్య దేవానాయక్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. దేవా నాయక్ కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికోసం పాటుపడుతూ, రాష్ట్రంలో మరెన్నో ఉన్నత స్థానాలను అధిరోహించాలని వారు కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో భట్టి యువసేన అధ్యక్షులు దంతోజు నవీన్ కుమార్,ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ రసమల్లా నర్సయ్య, ఆకారపు స్వప్న,మాజీ సర్పంచ్ బోడా సరిత,కోరం హనుమంతు,ధర్మ,భూక్యా కిషన్,పాండు తదితరు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న సెల్ఫోన్ అందజేత



**భద్రాచలం టౌన్,జూన్ 15(ప్రజాజ్యోతి ):** బస్సులో సెల్ ఫోన్ పోగొట్టుకోవడంతో స్టేషన్ మేనేజర్ ఆ మహిళకు ఫోను అందజేసిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. పెద్దపల్లికి చెందిన పాఠకుల రిషిత అనే మహిళ రూ.12వేల విలువైన సెల్ ఫోన్ భద్రాచలం డిపోకు చెందిన కొత్తగూడెం వెళ్లే ఆర్టీసీ బస్సులో పొగొట్టుకుంది. ఆ సెల్ ఫోన్ అందులో ప్రయాణీకునికి దొరకగా వారు తీసుకువచ్చి స్టేషన్ మేనేజర్ అల్లం నాగేశ్వరరావుకు అందజేశారు. ఆ ఫోన్ నెంబర్ల ఆధారంగా ఎవరి ఫోనో తెలుసుకుని భద్రాచలం వచ్చికి తీసుకోవాలని చెప్పగా రిషిత బస్టాండ్ రావడంతో ఆమెకు స్టేషన్ మేనేజర్ సెల్ ఫోన్ అప్పగించారు.

## క్రీడా పాఠశాలలో ప్రవేశాలకు ఎంపికలు




**భద్రాచలం టౌన్,జూన్ 15 (ప్రజాజ్యోతి ):** భద్రాచలం మండల పరిధిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో నాల్గవ తరగతి చదువుతున్న విద్యార్థులకు తెలంగాణ క్రీడల పాఠశాలలో ఈ విద్యాసంవత్సరానికి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఎంఈవో తోటమళ్ల రమ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 18న భద్రాచలం మండలంలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో సంబంధిత క్రీడా పాఠశాలలో పోటీలు నిర్వహించబడతాయని ఈ పోటీల్లో ప్రతిభకనబర్చిన విద్యార్థులను ఎంపిక చేసి జిల్లా స్థాయికి పంపిస్తారని ఈ పోటీల్లో పాల్గొనే విద్యార్థులు తమ వివరాలను ఆన్లైన్లో tgss.telangana.gov.in వెబ్సైట్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. ఈ రిజిస్ట్రేషన్ ప్రింట్ను తీసుకుని 18న ఉదయం 9 గంటలకు జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల భద్రాచలానికి హాజరుకావాలని తెలిపారు.

## నేడు ఐటీడీఏలో గిరిజన దర్బార్



**భద్రాచలం టౌన్ జూన్ 15 (ప్రజాజ్యోతి ) :** భద్రాచలం ఐటీడీఏ కార్యాలయం లో సోమవారం గిరిజన దర్బార్ నిర్వహిస్తున్నట్లు భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్ ఆదివారం తెలిపారు. ఈ గిరిజన దర్బార్ ఉదయం 10.30 గంటలకు ఐటీడీఏ సమావేశ మందిరంలో జరుగుతుందని, అన్నిశాఖల ఐటీడీఏ యూని ట్ అధికారులు సకాలంలో హాజరుకావాలని తెలిపారు. గిరిజనులు వారి సమ స్యలకు సంబంధించి అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదులు అందించాలని తెలిపారు.

## స్పోర్ట్స్ స్కూల్ లలో ప్రవేశాలకు దరఖాస్తు షురూ

**టేకులపల్లి, జూన్ 15,ప్రజాజ్యోతి :** స్పోర్ట్స్ స్కూల్లో 4వ తరగతి ప్రవేశాలు పొందుటకు నోటిఫికేషన్ వెలువడింది.మండలంలోని క్యాంపు ఇన్చార్జిలందరూ గమనించి ట్రైనింగ్ ఇచ్చినటువంటి స్టూడెంట్స్ ఎవరైనా ఉంటే తక్షణమే ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేపించగలరు అని ఎంఈఓ జగన్ ఒక ప్రకటనలో తెలిపారు. ముందుగా రిజిస్ట్రేషన్ చేపించినట్టయితే మండలంలో సెలక్షన్స్ కి తర్వాత, జిల్లా స్థాయిలో,ఆ తర్వాత రాష్ట్రస్థాయిలో వెళ్ళుటకు అవకాశం ఉంటది. కావున ప్రతి ఒక్కరూ క్రింద తెలిపిన వెబ్సైట్లో తప్పనిసరిగా నాలుగో తరగతిలో స్పోర్ట్స్ స్కూల్లో ప్రవేశాలు పొందుటకు వెంటనే రిజిస్ట్రేషన్ చేపించగలరు. నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థులు అప్లై చేయుటకు చివరి తేదీ 18-06-25 ప్రధానోపాధ్యాయులు విద్యార్థులకు తగిన సమాచారం ఇవ్వగలరని ఎంఈఓ జగన్ తెలిపారు, త్వరలో మండల స్థాయి సెలక్షన్స్ తేదీ త్వరలో అనౌన్స్ చేస్తారు.

# ఏజెన్సీ జర్నలిస్టులు సంఘటితం కావాలి

- భద్రాచలంలో జర్నలిస్టుల అలయ్ బలయ్



**భద్రాచలం టౌన్, జూన్ 15 (ప్రజాజ్యోతి):** భద్రాచలం ఏజెన్సీలోని జర్నలిస్టులంతా సంఘటితం కావాలని సీనియర్ జర్నలిస్టుల కొండూరి రమేష్ బాబు పిలుపునిచ్చారు. భద్రాచలంలోని గిరిజన అభ్యుదయ భవన్లో ఆదివారం ఏజెన్సీ జర్నలిస్టులతో నిర్వహించిన అలయ్ బలయ్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. యూనియన్లు, ప్రెస్ క్లబ్లకు అతీతంగా పలువురు జర్నలిస్టులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ప్రస్తుతం ఏజెన్సీలో ప్రకృతి వనరుల విధ్వంసం ఎక్కువగా జరుగుతుందని,దీనిపై వృత్తిపరంగా ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ జర్నలిస్టులు రిపోర్టింగ్ చేస్తున్నారని పేర్కొన్నారు. ఆపరేషన్ కగార్ వార్తలతో పాటు ఇసుక, గంజాయి, మట్టి, రేషన్ మాఫియా వార్తలను ధైర్యంగా కవర్ చేస్తున్న జర్నలిస్టులు వ్యక్తిగతంగా ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఇలాంటి సమయంలోనే చేయి చేయి కలిపి జర్నలిస్టులంతా ఏకమై తమ సహచరులకు అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. వృత్తిపరంగా,వ్యక్తిగతంగా ఎదురయ్యే సవాళ్లను కూడా అధిగమించాలంటే ఐక్యతే ప్రధానం అన్నారు. నిరంతరం అలయ్ బలయ్ వంటి ఆత్మీయ సమ్మేళనాలు జరుపుకోవడం ద్వారా మనలో ఆత్మస్థైర్యం పెరుగుతుందని అన్నారు. వృత్తిపరం గా తోటి జర్నలిస్టులతోనే ఎదురయ్యే అసమానతలపై పలువురు జర్నలిస్టులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి వాటిపైనా సరైన పరిష్కారం కనుగొనే దిశగా భవిష్యత్లో జరిగే సమావేశంలో నిర్ణయం తీసుకుందామని, ఈసారి సమావేశంలో అందరి అలోచనలకనుగుణంగా ఒక కమిటీని ఏర్పాటు చేసుకుందామని జర్నలిస్టులు తీర్మానం చేశారు.

## కన్నులపండువగా రామయ్యకు నిత్యకల్యాణం



**భద్రాచలం టౌన్,జూన్ 15(ప్రజాజ్యోతి):** భద్రాచలం శ్రీసీతారామచంద్ర స్వామి దేవస్థానంలో ఆదివారం అంతరాలయంలో మూలవరులకు 108 స్వర్ణ పుష్పాలతో అర్చన అర్చకులు జరిపారు.అంతరాలయంలోని ధృవ మూర్తులకు ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. ఈ అభిషేకంలో పాల్గొన్న భక్తులు మురిసిపోయారు. అర్చకులు తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతం పలికి ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు,నిత్యబలిహరణం,నిత్యపూజలు నిర్వహించారు.అనంతరం స్వామివారి నిత్యకల్యాణ మూర్తులను ప్రాకార మండపానికి తీసుకువచ్చి శాస్త్రోక్తంగా నిత్యకల్యాణం నిర్వహించారు.కల్యాణంలో పాల్గొన్న జంటలకు స్వామివారి ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు.

# మోడీది ఉత్తమ పాలన విధానం

- ప్రపంచానికే అన్నం పెట్టే స్థాయికి భారత్ ఎదిగింది
- దేశాభివృద్ధికి నూతన ఆర్థిక విధానాలు.. శ్రీనివాసరెడ్డి ...బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు





**అశ్వారావుపేట, జూన్ 15, ప్రజాజ్యోతి:** దేశంలో ప్రధానమంత్రి మోడీ ఆధ్వర్యంలో ఉత్తమ పాలనా విధానం అమలవుతుందని, ప్రపంచానికే అన్నం పెట్టే స్థాయికి భారత్ ఎదుగుతుందని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసరెడ్డి అన్నారు .ఆదివారం మున్సిపాలిటీ పరిధిలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో మండల అధ్యక్షుడు మెట్టా వెంకటేష్ అధ్యక్షతన మోడీ 11 సంవత్సరాల పాలనపై వికసిత భారత్ సంకల్పసభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ దేశాభివృద్ధికి ప్రధానమంత్రి మోడీ ఆధ్వర్యంలో నూతన ఆర్థిక విధానాలు అమలు జరుగుతున్నాయని, భారత్ ప్రపంచ నైపుణ్యాల రాజధానిగా మారుతుందన్నారు. దేశవ్యాప్తంగా ఎన్నో మార్పులు తీసుకొచ్చిన ఘనత మోడీకే తగ్గిందని,అంతరిక్ష రంగంలో సైతం భారత్ దూసుకుపోతుందన్నారు.ఉపాధి కల్పనలో గణనీయమైన ప్రగతి సాధించామని యువతకు నూతన ఉపాధి అవకాశాలు అందుబాటులో ఉన్నాయన్నారు అన్ని రంగాల్లో ఆధునిక సాంకేతికతకు పెద్దపీట వేస్తూ త్వరలోనే భారత్ ప్రపంచంలోనే మూడో ఆర్థిక వ్యవస్థగా ఆవిర్భవిస్తుందన్నారు. ఆర్టికల్ 370, పెద్దనోట్లు రద్దు ట్రిపుల్ తలాక్, వన్ నేషన్ ,వన్ రేషన్ వంటి ఎన్నో అద్భుతమైన కార్యక్రమాలను మోడీ సారధ్యంలో అమలు జరిగాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్విటి కొండ, పమిడి లక్ష్మీ నారాయణ, రాయుడు ఆంజనేయులు, పుష్కర కుమార్ ,జల్లిపల్లి అరవింద్, శీమకుర్తి సుబ్బారావు, మైనవరపు రాజేష్, మద్దాల దేవి, చిట్టి శ్రావణ్, తాతా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## దాసుతండాలో పారిశుద్ధ్య సేవలపై కరవైన పట్టింపు



**టేకులపల్లి,జూన్ 15,ప్రజాజ్యోతి:** మండలం దాసుతండా గ్రామపంచాయతీలో పారిశుద్ధ్య పనులు అస్తవ్యస్తంగా తయారయ్యాయని అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోవడం లేదని గ్రామస్థులు చెబుతున్నారు. మురుగు కాలువలో పేరుకుపోయిన చెత్త, దారి వెంట ఉన్న పిచ్చి మొక్కలతో దోమలు ప్రబలి రోగాల బారినపడుతున్నామని వాపోతున్నారు. మండల అధికారులు స్పందించి సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నారు.

## ఘనంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పుట్టినరోజువేడుకలు నిర్వహించిన మండల అధ్యక్షులు వనమాగాంధీ

**అన్నపురెడ్డిపల్లి, జూన్ 15,ప్రజా జ్యోతి:** తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క జన్మదినం సందర్భంగా అశ్వారావుపేట నియోజకవర్గ అన్నపురెడ్డిపల్లి మండలం లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వనమా గాంధీ ఆధ్వర్యంలో అన్నపరెడ్డి పల్లి ప్రధాన సెంటర్లో ఘనంగా పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు కేక్ కట్ చేసి మండల నాయకులు, అభిమానులు,కార్యకర్తలతో కలిసి భట్టి విక్రమార్క జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పేదల పట్ల ఆయనకు ఉన్న దయ, బడుగు బలహీన వర్గాల కోసం తీసుకుంటున్న నిర్ణయాలు ఎంతో గొప్పవని వనమా గాంధీ ప్రశంసించారు. ఆయన ప్రజాస్వామ్య పరిరక్షణకు నిలువెత్తు ప్రతిరూపంగా తెలంగాణను సమానత్వంతో అభివృద్ధి దిశగా తీసుకెళ్తు, నిస్వార్ధంగా ప్రజల కోసం పనిచేసే నాయకుడని కొనియాడారు.ఈ పుట్టినరోజు ఆయనకు ఆరోగ్యంగా దీర్ఘాయుష్షుతో మరెన్నో ప్రజాహిత కార్యక్రమాలను విజయవంతంగా చేపట్టే శక్తిని కలిగించాలని ఆ దేవుణ్ణి కోరుకుంటున్నానన్నారు. కార్యక్రమంలో దోసపాటి శంకర్ రావు, వనమా శీను, పూర్ణచంద్రరావు, దోసపాడు రాంబాబు, ప్రభాకర్ రావు, మోహన్ రావు, మహేష్, సైదులు, నరసింహారావు, బజార్, ముక్తేశ్వరరావు, బుచ్చమ్మ, రేణుక, రంజాన్ నాగు, రమేష్, సాయి, వెంకటేశ్వర్లు, మహేష్, సీతయ్య, రామారావు, రాజు, తదితరులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

